సూర్య
నేటి దినపత్రిక
17వ
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,25 ఫిబ్రవరి 2024



# 3వ బూత్ లెవెల్,4,5వ తేదీల్లో ఇంటింటికీ పల్స్ పోలియో

**- జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశంలో జెసి ఎస్.రామ్ సుందర్ రెడ్డి**




**భీమవరం,మేజర్‌న్యూస్ :** 2 చుక్కలతో నిండు నూరేళ్ళ రక్ష అని పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా విజయవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి పేర్కొన్నారు. మార్చి 3వ తేదీన నేషనల్ ఇమ్యునైజేషన్ డే సందర్భంగా జిల్లాలో నిర్వహించే పల్స్ పోలియో ఏర్పాట్లపై శనివారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో డిఎంహెచ్ఓ డా.డి.మహేశ్వర రావు,డిసిహెచ్ఎస్ డా.పి.సూర్యనారాయణ, సంబందిత అధికారులతో కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యంతోనే పోలియో నిర్మూలన వంద శాతం సాధ్యం అవుతుందన్నారు. ఈ సందర్భంగా పల్స్ పోలియో చుక్కలకు సంబంధించి గోడ పత్రికను జిల్లా జాయింటు కలెక్టరు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్డీవో కె.చెన్నయ్య, జిల్లా వైద్య శాఖ అధికారి డా.డి మహేశ్వర రావు, డిసిహెచ్యస్ డా.పి.సూర్య నారాయణ, జిల్లా ఇమ్యూనికేషన్ అధికారి డా.డి.సుధాలక్ష్మి,జిల్లా ఆరోగ్య శ్రీ కోఆర్డినేటరుడా.యస్ కీర్తి కిరణ్,జిల్లావిద్యాశాఖఅధికారి ఆర్.వెంకటరమణ, జిల్లా పంచాయతీ శాఖ అధికారి ఆర్. విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులకు పట్టాలు ఇవ్వండి - లేదా తప్పుకోండి..!

**ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజుకు మాజీ మంత్రి పితాని సవాల్**



**పెనుమంట్ర, మేజర్ న్యూస్ :**ఎన్నికల కోడ్ రాకముందే విలేకరుల ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, లేదంటారా ఇదే మీకు ఆఖరి అవకాశం అని మాజీమంత్రిపితాని సత్య నారాయణఎమ్మెల్యేశ్రీ రంగనాథరాజును ఉద్దేశించి అన్నారు. శనివారం పితాని తన ఎన్నికలపాదయాత్రలో భాగంగా మండలం లోని మార్టేరు పుంత వీధిలో నివాసం ఉంటున్న వార్త విలేఖరి ఉండపల్లి నాగ భూషణం ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీసి, యోగక్షేమాలగురించిఅడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ మేము విలేకరులకు ఇచ్చిన 13 పట్టాలు అన్ని అనుమతులతో మంజూరు చేసామని తెలిపారు. ఆ పట్టాలు నకిలీ పట్టాలనీ వైసిపినాయకులుప్రచారంచేయడం హేయమని అన్నారు. విలేకరులకు తక్షణం పట్టాలు ఇవ్వాలని, రంగనాథరాజు మీకు చేతకాకపోతే తప్పుకోండి అని పితాని సవాల్ విసిరారు.ఇటీవల క్యాన్సర్ ట్రీట్మెంట్ హైదరాబాద్ బసవతారకంలో ట్రీట్మెంట్ చేయించుకుని వచ్చిన వార్త విలేకరిని కలిసి ధైర్యం చెప్పారు. నాగ భూషణాన్ని ఆర్థికంగా అన్ని విధాల ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## 7 నియోజక వర్గాలకు

# టిడిపి అభ్యర్థుల ఎంపిక

**తొలి విడత పేర్లు ప్రకటించిన చంద్రబాబు**


ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు


ఎమ్మెల్యే మంతెన రామరాజు


మాజీ మంత్రి పితాని సత్యనారాయణ


ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి


మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధా కృష్ణ


సొంగ రోషన్ కుమార్


బడేటి రాధాకృష్ణయ్య (చంటి)

**ఏలూరు, సూర్యబ్యూరో :** తెలుగుదేశం పార్టీ ఎట్టకేలకు అధికారకంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను 7గురు అభ్యర్థుల పేర్లు ప్రకటించింది. శనివారం అమరావతిలో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సంయుక్తంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి పార్టీల అభ్యర్థుల పేర్లు ప్రకటించారు. అయితే జనసేన పోటీ చేసే నియోజకవర్గాలఅభ్యర్థులపేర్లుఇంకా ప్రకటించలేదు. కాగా సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మళ్లీ సీట్లు ఇవ్వాలనే తెలుగుదేశం పార్టీ నిర్ణయం మేరకు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుండి గత ఎన్నికల్లో విజయం సాధించిన ఇద్దరు ఎమ్మెల్యేలకు మళ్లీ సీట్లు దక్కాయి. అందులో భాగంగా పాలకొల్లుకు మళ్లీ ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు, ఉండి అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే మంతెన రామరాజు ( రాంబాబు) కు సీట్లు లభించాయి. డాక్టర్ నిమ్మల రామానాయుడు ఇప్పటికే 2 సార్లు విజయం సాధించి,3 వ సారి హ్యాట్రిక్ సాధించే ప్రయత్నంలో ఉన్నారు. మంతెన రామరాజు ఉండి నుండి గత ఎన్నికల్లో విజయం సాధించిమళ్లీరెండోసారిఅదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. అయితే ఆయన సోదరుడు, మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు ( కలవపూడి శివ) తన పాత నియోజకవర్గమైన ఉండి సీటు ఆశించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు మళ్ళీ సీట్లు ఇవ్వాలనే నిబంధన కారణంగా ఆయన పేరును పార్టీ అధినేత చంద్రబాబు పరిగణలోకి తీసుకోలేదని సమాచారం. ఇక ఏలూరు అభ్యర్థిగా బడేటి రాధాకృష్ణయ్య ( చంటి), తణుకు నుండి మాజీ ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ, నూజివీడు స్థానం నుండి వైసీపీ నుండి టిడిపిలోకి వస్తున్న ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి, ఆచంట నుండి మాజీ మంత్రి, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ, చింతలపూడి( ఎస్.సి) నుండి సొంగ రోషన్ కుమార్ కు సీట్లు ఇస్తున్నట్టు చంద్రబాబు ప్రకటించారు. దీనితో ఈఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో, ఆయా అభ్యర్థుల అనుచరులు ఆనందోత్సాహాలతో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచి తమ హర్షాతి రేఖలు వ్యక్తం చేశారు.

## బొర్రంపాలెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**టీ.నర్సాపురం,మేజర్‌న్యూస్:** బొర్రంపాలెం ఎంఆర్‌సి కాలనీలో శనివారం జడ్పిటిసి సభ్యులు సామంతపూడి సూరిబాబు చేతుల మీదుగా 40 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్డు, డ్రైనేజీ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూఎమ్మార్సీ కాలనీలో కరోనావల్లగత కాలంలో అభివృద్ధి పనులు మొదలుపెట్టి నిధులు ఆగిపోవడం వలన పనులు ఆపేశారన్నారు. గడపగడపకుమనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు పర్యటించినప్పుడు గ్రామస్తులు సిసి రోడ్లు,డ్రైనేజీలు నిర్మించాలని కోరడంతో ఇచ్చిన హామీ మేరకు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వైసిపి ఓటు రాజకీయం కాదని ఇచ్చిన మాటని నిలబెట్టుకునేపార్టీఅన్నారు. కార్యక్రమంలో కొత్త ప్రకాష్ బాబు, ఎంపీటీసీ కలపర్తి సుజాత,రామకృష్ణ,తోట శ్యామల,గంగాధర్, సర్పంచ్ కలపర్తి వెంకటేశ్వరమ్మ, మునీశ్వరరావు, ఉమ్మడి తేజ, మాణిక్యాల రావు,ఆనందరావుతదితరులు పాల్గొన్నారు.

## తాడేపల్లిగూడెం నుండే ఎన్నికల శంఖరావం


టీడీపీ రాష్ట్ర,ఉమ్మడి ప.గో జిల్లా నాయకులు, జనసేన నాయకులు

**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్** తాడేపల్లిగూడెంలో మారిశెట్టి కల్యాణ మండపం నందు 28వ తేది జరుగు భారీ బహిరంగ సభ సందర్భంగా తెలుగుదేశం,జనసేన నాయకుల సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. నాయకులు మాట్లాడుతూ బుధవారం జరుగు సభకు ఇరు వైపు నాయకులు సమన్వయంతో అధికసంఖ్యలో ఈ కార్యక్రమంనకు పాల్గొనేలా చేసి విజయవంతం చెయ్యాలని పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఇదే ఉమ్మడి పార్టీల ఎన్నికలు శంఖరావం అని అన్నారు. రాబోయే ఎన్నికలు మనకు, రాష్ట్ర ప్రజలకు ప్రయోజనం కలిగించేలా ఉమ్మడి అభ్యర్థులు ఎవరైనా అందరు కలసి పోరాటం చెయ్యాలి అని అన్నారు.

ఈ సభ ద్వారా ఈ వైసీపీ ప్రభుత్వం తరుపు అభ్యర్థులకు దడ పుట్టించేలా సభను విజయవంతం చెయ్యాలని అన్నారు. సమావేశం అనంతరం బహిరంగ సభ ప్రాంగణాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు రాష్ట్ర, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా లోని తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్తిపాటి పుల్లారావు, మందలపు రవి, తోట సీతరామలక్ష్మి ,పితానిసత్యనారాయ కొల్లురవీంద్ర,నిమ్మల రామానాయుడు,గన్ని వీరాంజనేయులు, కొత్తపల్లి శామ్యూల్ జవహర్, మంతెన రామరాజు, వలవల మల్లిఖార్జున రావు, బడేటి చంటి, తంగిరాల సౌమ్య, బూరుగుపల్లి శేషారావు, సొంగ రోషన్, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు.జనసేన నాయకులు కొటికలపూడి గోవిందరావు, పీవీ రామరాజు, బొలిశెట్టి శ్రీనివాస్, పచ్చమట్ల ధర్మరాజు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంక్షేమ కార్యక్రమాల ప్రదాత సీఎం జగన్

**రాష్ట్ర హెూం శాఖ మంత్రి తానేటి వనిత**





**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని విపత్తులను ఎదుర్కొన్న పేద ప్రజలకు వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలను అలాగే గ్రామ అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందించడం ఆనందదాయకమని ఆమె అన్నారు. శనివారం ఉదయం చిన్న వెంకన్న ఆలయానికి విచ్చేసిన ఆమె స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం గ్రామంలోని పోలీస్ స్టేషన్ నుండి గుండుగోలుగుంట గ్రామం వెళ్లే రోడ్డును, గొల్లల కాలనీ నుండి సత్తెనగూడం వెళ్లి రోడ్డు ను, కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గుండుగొలను కుంట సొసైటీ చైర్ పర్సన్ గోపా నాగేశ్వరరావును, ద్వారకాతిరుమలగ్రామవైఎస్ఆర్సిపినాయకులు పొనమాల ఉమామహేశ్వరరావు నాగరాజులను పరామర్శించారు. ఈ క్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బొండాడ మోహిని వెంకన్నబాబు, స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, సొసైటీ అధ్యక్షులు గుర్రాల లక్ష్మణ్, డీసీఎంఎస్ డైరెక్టర్ జంగా వెంకట కృష్ణారెడ్డి,మండల కన్వీనర్ ప్రతాపనేని వాసు,జడ్పిటిసి సామ్యూల్, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, సొసైటీ అధ్యక్షులు,వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు,ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు, మండల వైసీపీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోదండ రామాలయం పున ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్:** మండలంలోని కామయ్యపాలెం గ్రామంలో కోదండ రామలయ పున ప్రతిష్ట కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, తెల్లం రాజ్యలక్ష్మి పాల్గొని స్వామివారి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా ఆ కోదండ సీతారాముల ఆశీస్సులతో తెల్లం రాజ్యలక్ష్మి అఖండ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలు పొందాలని పార్టీ నాయకులు కోరుకున్నట్లు వెల్లడించారు. అలాగే ఎమ్మెల్యే బాలరాజు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంద ప్రసాద్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సహాయం చేయడమే నా లక్ష్యం

**ఎడ్ల తాతాజీ మాజీ డిసిఎంఎస్ చైర్మన్**



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** పాలకొల్లు రూరల్ పంచాయతీ పరిధిలో యాళ్లవాని గరువు గ్రామానికి చెందిన కడు నిరుపేద మెండల పుష్పలత దంపతులకు నాలుగు చక్రాల తోపుడు బండిని ఎడ్ల తాతాజీ వారి మిత్రబృందంతో కలిసి శనివారం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా పేదవారికి సహాయం చేయాలని సంకల్పంతో పట్టణంలో అనేకమందికి నాలుగు చక్రాల తోపుడు బండ్లను అందజేశామని అన్నారు, ఈ కార్యక్రమంలో మామిడి బాబు, నంబూరి గంగా పవన్, పెచ్చెట్టి కృష్ణాజి, కావలి శ్రీను, గంట నరేష్ బాబు, వరంగల్ హనుమంతరావు, పాలపర్తి కృపనాద్, జోగి వెంకటేశ్వరరావు, చెన్ను విజయ్, మండెల బుజ్జి, చిట్టిబాబు పాల్గొన్నారు

## ఆదర్శనీయులు న్యాయవాది అందే బాపన్న

**హైకోర్టు న్యాయ మూర్తులు**





**నరసాపురం, మేజర్‌న్యూస్ :**న్యాయవాద వృత్తి నైపుణ్యంలో సీనియర్ న్యాయవాదులు అవలంభించిన క్రమశిక్షణ, సాంప్రదాయాలను నేటి న్యాయవాదులు పాటిస్తూ ముందుకు సాగాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు కోరారు. శనివారం నరసాపురంలోని న్యాయస్థానాల ప్రాంగణంలో సీనియర్ న్యాయవాది, స్వర్గీయ అందే బాపన్న చిత్ర పటాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఉద్దండులైన న్యాయమూర్తులను,న్యాయవాదులను అందించిన ఘన చరిత్ర నరసాపురంబార్ అసోసియేషన్‌కు ఉందని తెలిపారు. నరసా పురం న్యాయస్థానంలో అందే బాపన్న అందించిన సేవలు స్ఫూర్తి దాయకమైనవని ఆయన అన్నారు. సీనియర్ న్యాయవాదులు ఓపిక ఉన్నంతవరకూన్యాయస్థానాలకువచ్చిసేవలుఅందించాలన్నారు . హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్య మాట్లాడుతూ నరసాపురంలో న్యాయవాదిగా పనిచేసిన అందే బాపన్న తన తండ్రి సమకాలీకురని గుర్తు చేసారు. న్యాయవాదులు క్రమశిక్షణతో పనిచేస్తే న్యాయవాద వృత్తిలో రాణించడానికి ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా అందే బాపన్న జీవిత విశేషాలను వివరిస్తూ రూపొందించిన మాలికను విడుదల చేసిన హైకోర్టు న్యాయమూర్తి,జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ బాపన్న జీవన ప్రస్థానాన్ని పరిశీలిస్తే న్యాయవాదిగా పేరు ప్రఖ్యాతలు ఎలా గడించవచ్చో అర్థం అవుతుందన్నారు. న్యాయవాదిగా సమాజంపట్ల బాపన్న గౌరవ భావంతో దృష్టి పెట్టారన్నారు.ప్రజలకు న్యాయసహాయాన్ని అందించడం ద్వారా ఆయన తన పాత్రను సార్థకం చేసుకున్నారని తెలిపారు.హైకోర్టు మరో న్యాయమూర్తి నూనెపల్లి హరనాథ్ మాట్లాడుతూ సీనియర్ న్యాయవాదుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సభలో ఇంకా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ సి.వై.సోమ యాజులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్త మకుమార్,ఆంధ్రప్రదేశ్ బార్‌కౌన్సిల్ సభ్యులు బి.వి.కృష్ణారెడ్డి, సీనియర్ న్యాయవాదులు కానూరి స్వామి నాయుడు, వంగల వెంకటాచార్యులు, చదలవాడ జ్ఞాన ప్రకాష్, అడబాల సుబ్రహ్మణ్యం, చెరుకూరి మురళీధర రావుఎం.వి.రామారెడ్డి, పోలిశెట్టి రఘురామారావు,పోలిశెట్టి సూరిబాబు, పుప్పాల వెంకట కృష్ణారావు తదితరులు మాట్లాడారు. సభకు బార్ అసోసియేషన్ అధ్యక్షులు చల్లా దానయ్య నాయుడు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి పి.విజయదుర్గ, సీనియర్ సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వరలక్ష్మి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాస్, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు. తొలుత ఆహ్వానితులను బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్. జి.కుమార్ వేదికపైకి ఆహ్వానించగా అందే బాపన్న కుమారుడు సీనియర్ న్యాయవాది అందే రాజా వందన సమర్పణ చేసారు.ఈ సందర్భంగా న్యాయమూర్తులకు బార్ అసోసియేషన్ సభ్యులు జ్ఞాపికలు అందజేసి సత్కరించారు.

## జగన్ ను మళ్లీ సిఎంని చేయాలి : ఆళ్ల నాని




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక 21,22వ డివిజన్ కార్యకర్తల సమావేశం శనివారం సత్రంపాడు ఆంబేద్కర్ నగర్‌లో మాజీ సర్పంచ్ జ్ఞాయేసు ఇంటి వద్ద ఉపముఖ్య మంత్రి,ఏలూరు జిల్లా వైసిపి ఆద్యక్షులు, ఏలూరు శాసనసభ్యులు ఆళ్ల నాని అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆళ్లనాని మాట్లాడుతూ,మ్యానిపేస్టోలో ఇచ్చిన హమిలు తూచ తప్పకుండా అమలు చేసిన నాయకుడు జగన్ మోహన్ రెడ్డికి మరోసారి పట్టం కట్టాలి అని కార్యకర్త లకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో 21వ డివిజన్ కార్పోరేటర్ అన్నపనేని భారతి రవికుమార్,22వ డివిజన్ కార్పోరేటర్ డిప్యూటి మేయర్ నూకపేయ్యి సుధిర్ బాబు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గోన్నారు.

## ఆర్యవైశ్యుల సంక్షేమానికి సీఎం జగన్ కృషి

**రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ , పాలకొల్లు వైసీపీ కార్యాలయంలో పాలకొల్లు నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావుని మర్యాదపూర్వంగా కలుసుకున్నారు, పాత్రికేయులతో మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత ఆర్యవైశ్యులకు ఏ ప్రభుత్వం కూడా అందించలేని సంక్షేమ ఫలాలు ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రమే అందించిందని ఆయన అన్నారు, వచ్చే 2024 ఎన్నికలలో మా ఆర్యవైశ్యులంతా గుడాల గోపికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని మీడియా సమక్షంలో తెలిపారు, గోపి లాంటి మంచి వ్యక్తి సమర్థవంతమైన నాయకుడు పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో అవసరమని ఈసారి పాలకొల్లులో వైసిపి జెండాను ఎగరవేసి జగన్మోహన్ రెడ్డికి బహుమతిగా ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంక్షేమ సంఘం నాయకులు మామిడి బాబు,నంబూరి గంగా పవన్, బాల్‌రెడ్డి వైసిపినాయకులు పాల్గొన్నారు,

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పివిఆర్



**నర్సాపురం, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నర్సాపురం నియోజకవర్గఇన్చార్జి పులపర్తి వెంకటేశ్వరరావు (పివిఆర్)ను నియమించారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు నార్ని తాతాజీ శనివారం నియామక పత్రం అందజేశారు. పివిఆర్‌తో పాటు నర్సాపురంకు చెందిన గునిశెట్టి శ్రీనివాస రావు, గుడాల ఈశ్వరచంద్ర, ఏందిలీప్ జిల్లాకార్యదర్శులుగా నియమించ బడ్డారు. దాసరి బాబి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులుగానియ మితులయ్యారు. ఈసందర్భంగాపివిఆర్ సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ నరసాపురం నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్నామని, జిల్లాలోపార్టీఅభివృద్ధికూడా మరింత కృషి కొనసాగిస్తానని అన్నారు.

# స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల పరిశీలన



**ఏలూరు/పెదపాడు,మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని ఒక పార్లమెంట్, 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్, ఈవీఎంల భద్రతకు అవసరమైన స్ట్రాంగ్ రూముల ఏర్పాటుకు సంబంధించి పెదపాడు మండలం వట్లురు.లోని శ్రీ సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో శనివారం పలు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులైన్ ఐటిడిఎ పిఓ యం.సూర్య తేజ,ఆర్డీవోలు ఎన్ ఎస్ కె ఖజావలి, భవాని శంకరి,అద్దయ్య,ముక్కంటి తదితరులు పరిశీలించారు. ప్రాంగణంలో చేపట్టాల్సిన ఏర్పాట్లపై సర్వే తదితర సంబంధిత సిబ్బందికి సూచనలిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు భద్రత తదితర అంశాలపై క్షేత్రస్థాయి పరిశీలన చేశారు.

# 29 లోపు షాపుల యజమానులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :**ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని దుకాణం,వాణిజ్య సంస్థల యజమానులు ఈ నెల 29 లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని పి.శ్రీనివాస్, కార్మికశాఖ ఉప కార్మిక కమీషనర్, ఏలూరు శనివారం ప్రకటనలో తెలిపారు. ఉద్యోగులు కలిగిన,ఉద్యోగులులేని సొంత వ్యాపార దుకాణాలు, సంస్థలు కూడా ఈ లైసెన్స్ పొందాలన్నారు.

సమీప గ్రామ సచివాలయంలో,మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసు కోవాలని సూచించినారు. అంతర్ రాష్ట్ర వలస కార్మికులను నియమించుకొనే సంస్థలు, పరిశ్రమలు కూడా తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేయించుకొనవలేనని సూచించినారు. ఇంటిగ్రేషన్ రిజిస్ట్రేషన్ చట్టం, 2015 క్రింద ఒకే రిజిస్ట్రేషన్ సెర్టిఫికెట్ ను పొందే వెసులుబాటు కలదని తెలియచేసినారు.

# గ్రామ అభివృద్ధి కోసం శ్రమించిన సర్పంచ్ షేక్ రహిమ బేగం హసేన్





**భీమడోలు,మేజర్ న్యూస్:** పొలసానిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి కుటుంబానికి. స్థలం సమకూర్చటంతో పాటు గృహ నిర్మాణ సంస్థ సహకారంతో సొంత ఇంటి కలలు సాకారం చేయటం ధ్యేయంగా పనిచేస్తున్నట్లు గ్రామ సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన తెలిపారు. గ్రామ సర్పంచిగా 3 సంవత్సరాల కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో సర్పంచ్ తన హయాంలో గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన ,కొనసాగుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు.

జగనన్న గృహ నిర్మాణ పథకం కింద గ్రామంలోని 3 కాలనీలలో గృహ నిర్మాణాల కోసం లక్షలాది రూపాయల వ్యయంతో భూసేకరణ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల వాసు బాబు గ్రామ అభివృద్ధికి వివిధ రూపాలలో సహకరిస్తున్న నేపథ్యంలో జాతీయ రహదారి పక్కన గల 44 ఇళ్ళ సముదాయం గల జగనన్న-వాసన్న కాలనీగా పేరు పెట్టామన్నారు. కాలనీ నిర్మాణానికి ముందే లబ్దిదారులు నిర్మాణాల కోసం ఇబ్బంది పడకుండా చూసేందుకు అవసరమైన విద్యుత్తు లైన్లో, తాగునీరు, రోడ్ల నిర్మాణాలు పూర్తి చేశామన్నారు. దాదాపుగా నూరు శాతం పూర్తైన కాలనీ మోడల్ కాలనీగా రూపొందిందని తెలిపారు. దీని సమీపంలోనే ఆజాద్‌కి అమృత్ నిధులతో చెరువును అభివృద్ధి చేశామని,అక్కడ ఆహ్లాదకరమైన వాతావరణ కోసం ఆ ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు.

ఇదేవిధంగా అక్కడ నిర్మాణాలు ప్రారంభం కావడానికి ముందే కనీస సౌకర్యాలైన రోడ్లు, తాగునీరు, విద్యుదీకరణ పనులు పూర్తయ్యాయన్నారు. గ్రామపం చాయతీ ఈ తరహాలో అభివృద్ధి చేసేందుకు స్థానిక శాసనసభ్యులు పుప్పాల వాసు బాబు తోపాటు గ్రామపంచాయతీ యాజమాన్యం తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నారని తెలిపారు.

# ఎమ్మెల్యే టీడీపీ సీటు బడేటి చంటికే

### ప్రకటించిన టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు



**ఏలూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:**ఏలూరు అసెంబ్లీ నియోజక వర్గ టిడిపి అభ్యర్థిగా బడేటి చంటి పేరు ను పొత్తులలో భాగంగా పార్టీ అధినేత చంద్ర బాబు నాయుడు శనివారం ప్రకటిం చారు. ఏలూరు టిడిపికి కేటా యించడంఎంఎల్ఏ అభ్యర్థిగా చంటి పేరు ప్రకటించగానే ఏలూరు టిడిపి వర్గాలు సంబరాలు జరుపుకున్నాయి.టిడిపి నాయకులు ఈ సందర్భంగా మిఠాయిలు పంచారు.కొన్నాళ్లుగా ఏలూరు అసెంబ్లీ స్థానం టిడిపికా? జనసేనకా?అనే ఉత్కంఠతకు తెరపడింది.ఏలూరు సీటు పై ఎన్నో ఆశలు పెట్టుకున్న జనసైనికులకు నిరుత్సాహాన్ని మిగిల్చింది. జనసేన.,టిడిపిలు ముందుగా కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం ఏలూరు అసెంబ్లీ సీటు టిడిపి నుండి బడేటి కిచ్చినా.లేదా జనసేన నుండి రెడ్డి అప్పలనాయుడు కిచ్చినా ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకోవడానికి ఏలూరు అసెంబ్లీ జనసేన టిడిపి ముఖ్య నేతలు ఉమ్మడి కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు ఎన్నికల కసరత్తు కు పదును పెట్టె ప్రయత్నం లో నిమగ్నమయ్యారు.

# మంతెన రామరాజు పేరు ప్రకటించడంతో హర్షాతి రేకాలు



**పాలకోడేరు మేజార్‌న్యూస్ :** ఉండి నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా మంతెన రామరాజు పేరును టిడిపి అధిష్టానం ప్రకటించడంతో ఆ పార్టీ వర్గాల్లో హర్షాతి రేకాలు వ్యక్తం అయ్యాయి. రామరాజు పేరు ప్రకటించేసరికి విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు స్వస్థలం మోగల్లు గ్రామంలో కార్యకర్తలతో కలిసి 'ఇంటింటా తెలుగుదేశం' కార్యక్రమంలో పర్యటిస్తున్నారు. ఈ వార్త వినగానే కార్యకర్తలు, అభిమానులు ఆనందంగా గంతులు వేశారు. అనంతరం ఎమ్మెల్యే రామరాజు టీడీపీ కార్యకర్తలు జనసేన నాయకులతో కలిసి ఉండి టికెట్ ను తనకే ప్రకటించడంతో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి లోకేష్ బాబుకి అచ్చంనాయుడు కి తోటా సీతా రామ లక్ష్మికి తనకు టికెట్ వచ్చేందుకు సహాయ సహకారాలు అందించినవారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం టీడీపీ జనసేన నాయకులు దొంగ కృష్ణ కామన రాంబాబు సాంబ్రాణి శంకురుడు గాదిరాజు శ్రీనివాసరాజు పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## గుబ్బల మంగమ్మ గుడి జాతర మహోత్సవాలు ప్రారంభం



**బుట్టాయిగూడెం :మేజర్ న్యూస్:** మండలంలోని కామవరం గ్రామ సమీపంలో ఉన్న గుబ్బల మంగమ్మ గుడి జాతర మహోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ జాతర మహోత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గుబ్బల మంగమ్మ గుడి ఆలయ కమిటీ సభ్యులకు 30 మందికి టీ షర్టులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సోదె సుధాకర్ తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి అందజేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలియజేశారు. ఇటీవల కూడా కొన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.

# మానవతా దృక్పథంతో ఆదుకోవాలి



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్ :** ఆపదలో ఉన్న వారిని మానవత్వంతో ఆదుకోవాలని జెఎల్ సీఎం డైరెక్టర్ కె.గాబ్రియేల్ అన్నారు. మండలంలోని అలివేరు గ్రామంలో అగ్ని ప్రమాదనికి గురై సర్వం కోల్పోయిన కుంజా కన్నయ్య,దుర్గమ్మ కుటుంబానికి కె విక్టోరియా అధ్వర్యంలో శనివారం జీసస్ లవ్ ఇన్ కేర్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక డైరెక్టర్ కె.గాబ్రియేల్ 10వేలరూపాయలు నగదు ఇతర సామాగ్రిని బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా గాబ్రియల్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు.తమ వంతు సహాయ సహకారాలు అందించడం వల్ల వారు ఆర్థికంగా నిల తొక్కుకునేందుకు వీలుంటుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో జెఎల్ సీఎం మినిస్ట్రీస్ ద్వారా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. తమ మినిస్ట్రీ ద్వారా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.పౌల్,సైమన్,జోషెప్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# పాత ఇనుప సామాన్ల గోడౌన్లో పేలుడు

### బీహార్ యువకుడికి తీవ్ర గాయాలు : పరిస్థితి విషమం



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం రూరల్ మండలం కొండ్రుపాలు గ్రామం వద్ద పాత ఇనుప సామాన్లు కొనుగోలు చేసే గోడౌన్‌లో పేలుడు సంభవించింది. ఏ క్రమంలో బీహార్ కు చెందిన కార్మికుడు తీవ్ర గాయాలు పాలయ్యాడు. పాత కెమికల్ డ్రమ్మును కట్ చేస్తూ ఉండగా డ్రమ్ములో ఉన్న గ్యాస్ ఒక్కసారిగా బయటకు రావడంతో ఉదర భాగం గాయపడి పొట్ట భాగం తీవ్రంగా దెబ్బతింది. స్థానికుల సహాయంతో తాడేపల్లిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రథమ చికిత్స అనంతరం బాధితుడు సచిన్ను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఓటు వేద్దాం.. ప్రజాస్వామ్యాన్ని బలపరుద్దాం



మండవల్లి,మేజర్ న్యూస్:ఓటు వేద్దాం.. ప్రజాస్వామ్యాన్ని బలపరుద్దాం అని కైకలూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లీడర్ సీ హెచ్ చెల్లెమ్మ అన్నారు.వివరాలలోకి వెళితే,సి డి పిఒ,సెక్టార్ సూపర్ వైజర్ ఆదేశాల మేరకు మండవల్లి మండలం ముదుతాళ్లపాడు గ్రామములో శనివారం ఓటు విలువ తెలిపేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తున్న నినాదం ఓటు వేద్దాం ప్రజాస్వామ్యాన్ని బలపరుద్దాం అని అన్నారు.

ఎన్నికల సంఘం అధికారులతో పాటు, స్వచ్ఛంద సంస్థలు, సుపరిపాలన వేదిక ఇలా ఎంతో మంది ఓటు విలువ చాటిచెబుతున్నారన్నారు. ఇదే విషయమై ఎన్నోచోట్ల ప్రచార బోర్డులు వెలుస్తున్నాయి. మంచి నాయకుడిని ఎన్నుకుంటేనే భవిత.. లేదంటే అంధకారం అని అవగాహన కల్పిస్తున్నారు. నీ సత్తా నిరూపించుకునే సమయం వచ్చినప్పుడు మిన్నకుండి తదనంతరం నిందించే కన్నా,ముందే మేల్కోవాలని చెల్లెమ్మ సూచిస్తున్నారు. మంచి చేస్తారనే నాయకుడికే పట్టం కట్టాలని విజ్ఞప్తి చేసారు. ఏ ఎన్ ఎం పద్మజ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు జరిగే ఏపీపీఎస్సీ గ్రూప్- 2 పరీక్షకు సర్వం సిద్ధం

### – జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి



**భీమవరం,మేజర్‌న్యూస్ :** నేడు అదివారం నిర్వహించనున్న ఏపీపీఎస్సీ గ్రూప్– 2 పరీక్ష కోసం జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సర్వం సిద్ధం చేయడం జరిగిందని జిల్లా జాయింటు కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 10:30 గంటల నుంచి 01:00 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, అభ్యర్థులు ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతిలేదన్నారు. అభ్యర్థులు ఉదయం 09:30 గంటల నుంచి10గంటలలోపు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, గ్రేస్ పీరియడ్‌తో కలిపి 10:15 గంటల వరకు అనుమతించనున్నట్లు తెలిపారు. జిల్లాలో 37పరీక్షాకేంద్రాలుఏర్పాటుచేయడం జరిగిందని, 14,546 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కానున్నారన్నారు. జిల్లాలో పరీక్షల కోసం 17 మంది రూట్ ఆఫీసర్లు (సీనియర్ జిల్లా స్థాయి అధికారులు),37 మంది లైజన్ ఆఫీసర్స్ (మండల స్థాయి అధికారులు)లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, పుస్తకాలు అనుమతి లేదు : గ్రూప్– 2 పరీక్షకు సెల్ ఫోన్లు,ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్, పుస్తకాలు అనుమతి లేదన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి హాల్ టికెట్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డు (ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడి కార్డ్, మొదలైనవి) తీసుకురావాలన్నారు.గ్రూప్–2 పరీక్షను విజయవంతంగా పూర్తి చేయాలని అభ్యర్థులకు జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఆ ప్రకటనలో తెలిపారు.

# ఓటు హక్కు స్వేచ్ఛగా వినియోగించుకునేలా చర్యలు





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి నెల వారీ నేర సమీక్షను శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏలూరు,జంగారెడ్డి గూడెం,నూజివీడు,పోలవరం సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజలు వారి ఓటు హక్కును స్వేచ్ఛగా నిర్భయంగా ప్రలోభాలకు గురి కాకుండా ఓటు హక్కు వినియోగించుకునేలాగా పటిష్టమైనటు వంటి చర్యలను అధికారులు తీసుకోవాలని అన్నారు.

ఏలూరు జిల్లాలలో అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో పోలింగ్ నిర్వహించే ప్రదేశాలను అధికారులు ముందుగా తనిఖీలు నిర్వహించి అక్కడ ఉన్నటువంటి సదుపాయాలను గురించి ఇతర ప్రభుత్వ డిపార్ట్మెంట్ వారితో సమన్వయం చేసుకుంటూ ఉండాలి అని,ఏలూరు జిల్లా రాష్ట్ర,జిల్లా సరిహద్దు ప్రాంతాలలో నిరంతరము వాహన తనిఖీలు నిర్వహించాలి అని సరిహద్దు ప్రాంతంలో ఉన్న మండల్లలో ఎన్నికల(కోడ్) నియమ నిబంధనలు అనుసరించి అధికారులు చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ జి.స్వరూప రాణీ,స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ఎన్ సూర్య చంద్ర రావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, అది ప్రసాద్,ఏలూరు డీఎస్పీ ఇ.శ్రీనివాసరావు ,డి.టి.సి డిఎస్పీ కె ప్రభాకర రావు,నూజివీడు డిఎస్పీ జంగారెడ్డి గూడెం డిఎస్పీ,డి.సి.అర్.బి ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బా రావు,ఏలూరు 1 టౌన్,2 టౌన్, 3 టౌన్ ఇన్స్పెక్టర్లు, సి.సి.యస్, భీమడోలు,పెదవేగి కైకలూరు టౌన్, కైకలూరు రూరల్,పోలవరం, కుక్కునూరు, జీలుగుమిల్లి, సి.ఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.

# బిజెపి శక్తి కేంద్ర ప్రముఖుల సమావేశం



**కుక్కునూరు మేజర్‌న్యూస్ :**ఏలూరు జిల్లా కుక్కునూరు మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయం లో బిజెపి మండల అధ్యక్షులు తూము వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన శక్తి కేంద్ర ప్రముఖుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏలూరు జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ హాజరయ్యారు అనంతరం ఆయన మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ బీజేపీ సంస్థాగతంగా బలోపేతం కావడానికి జోనల్ సమావేశాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని గ్రామీణ ప్రాంతాల్లో పార్టీని బలోపేతం చేయడానికి పోలింగ్ బూత్ స్థాయి కమిటీలను వేయడానికి వీలుగా ముందుగా ఇంచార్జ్‌ను నియమిస్తున్నామని ఇప్పటికె పోలింగ్ బూత్‌లకు ఇంచార్జ్‌లను నియమించారని ప్రతి మూడు లేదా ఆరు పోలింగ్‌బూత్‌లకు ఓ శక్తి కేంద్రంను ఏర్పాటు చేస్తున్నరని వాటికి ప్రముఖ్‌లను నియమించి పోలింగ్ బూత్ కేంద్రంగానే పార్టీ కార్యక్రమాలు నిర్వహించాలని ఇప్పటికే పార్టీ శ్రేణులను ఆదేశించింది. అందుకే శక్తికేంద్రాల ఏర్పాటును టార్గెట్‌గా పెట్టుకున్నారని ఈ నెల 27 న ఏలూరు ఇండోర్ స్టేడియంలో జరగబోయే భారీ బహిరంగ సభకు కేంద్ర రక్షణ శాఖ మంత్రివర్యులు శరాజ్‌నాథ్ సింగ్ హాజరవుతున్నారని ఆయన ఏలూరు జిల్లాకు రావడం ఇదే మొదటిసారి కావడంతో ఈ సభకు ప్రత్యేకత సంతరించుకుందని అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం నుండి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల గురించి పార్టీ కార్యకర్తలకు శక్తి కేంద్ర ప్రముఖుల సమావేశంలో దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పలు విషయాలపై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకట నర్సయ్య, కార్యదర్శి రాచామడుగు వరలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శులు మైసాక్షి రామాచారి, వెల్కమ్ బాలకృష్ణ, మండల ఉపాధ్యక్షులు దుద్దుకూరి కృష్ణార్జున రావు, చెరువుకట్ల సతీష్, జిల్లా కార్యవర్గ సభ్యులు బాణాల వీరాచారి, కోశాధికారి పల్లి లక్ష్మణాచార్యులు, యువ మోర్చా అధ్యక్షులు కోమాళ్ల బీక్ష్మా చారి, మండల కార్యదర్సులు తాడబోయిన నరేష్, కారుమంచి శంకర్రావు, పోలవరం నియోజకవర్గ విస్తారక్ అరేటి ఏసుబాబు,పొక్కుల నాగేశ్వరావు,రాచమడుగు నిరంజన్ మరియు తపన ఫౌండేషన్ ప్రతినిధి జి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా పౌర సరఫరాలశాఖ టెక్నికల్ అసిస్టెంట్ పోస్టులు

### – జిల్లా వెబ్ సైట్‌లో వివరాలు : జెసి లావణ్యవేణి

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా పౌర సరఫరాల మేనేజర్ కార్యాలయంలో ఒక ఏడాది పాటు తాత్కాలిక ఒప్పంద ప్రాతిపదికన పనిచేయు నిమిత్తం 5 టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్–3 పోస్టులకు 137 మంది అభ్యర్దులు దరఖాస్తు చేసుకాగా వారి విద్యార్హతల ఒరిజినల్ ధ్రువపత్రములు పరిశీలనకు 123 మంది అభ్యర్దులు హాజరైనట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి తెలిపారు. హాజరైన అభ్యర్దుల ధృవీకరణ పత్రములు విద్యా అర్హత ఆధారంగా నియామక నిబంధనల ప్రకారం అంతిమ పరిశీలన అనంతరం,మెరిట్,రోస్టర్ పాయింట్స్ అనుసరించి ఎంపిక వివరములు ఏలూరు జిల్లా అధికారిక వెబ్ సైట్ https:// eluru.ap.gov.in / notice_category / recruitment నందు ప్రచురించట ద్వారా గాని లేదా ఎంపిక అయిన అభ్యర్దుల వ్యక్తిగత ఫోన్‌లకు సమాచారం తెలపడం జరుగుతుందన్నారు.

# భీమడోలు మండలంలో బిజెపి ప్రచారం నిర్వహించిన జబర్దస్త్ టీం



**భీమడోలు, మేజర్ న్యూస్:** పదహారేళ్లగా నిస్వార్థంగా ప్రజా సేవ చేస్తున్న గారపాటి చౌదరికి ఓటు వేసి మద్దతుగా నిలవాలి అని ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం రానుందని, ఏలూరు నుండి కూడా బిజెపి అభ్యర్థి గారపాటి చౌదరిని గెలిపించుకుంటే డబుల్ ఇంజన్ అభివృద్ధి సాధ్యమవుతుందని సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్ అన్నారు. జబర్దస్త్ టీమ్, సినీ గాయకులతో కూడిన బృందం శనివారం భీమడోలు మండలంలోని పలు గ్రామాల్లో బిజెపి తరుపున ప్రచారం నిర్వహించి సందడి చేసింది. భీమడోలు మండలంలోని ఆగడాలలంక, గుండుగొలను, భీమడోలు,పూళ్ళ గ్రామాలలో పర్యటించి ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధి గురించి, తపన ఫౌండేషన్ ద్వారా గారపాటి చౌదరి గత 16 సంవత్సరాలుగా చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. జబర్దస్త్ కళాకారులు అదిరే అభి, అప్పారావు, బాబీ, వినోద్ (వినోదిని), ఇమ్మాన్యుయేల్ లు కామెడీ షోతో కడుపుబ్బ నవ్వించారు. సినీ గాయని గాయకులు అరుణ్ కౌండిన్య, వినుత్న పాడిన పాటలు స్థానికులల్లో ఉత్సాహం నింపాయి. ఈ కార్యక్రమంలో బిజెపి భీమడోలు మండల అధ్యక్షుడు పటేల్, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా సెంట్రల్ ఎక్సైజ్ దినోత్సవం




**ఏలూరు విద్యా ,విభాగం మేజర్‌న్యూస్:**ఏలూరు స్థానిక సత్రంపాడులో ఉన్న ఆదిత్య డిగ్రీ కళాశాలలో సెంట్రల్ ఎక్సైజ్ దినోత్సవం కళాశాల ప్రిన్సిపల్ వంగ వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏలూరు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ తిరుమణి పూజ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 24వ తేదీన సెంట్రల్ ఎక్సైజ్ డే జరుపుకుంటామని 1944 సంవత్సరంలో సాల్ట్ యాక్ట్ తో సెంట్రల్ ఎక్సైజ్ యాక్ట్ ఏర్పడిందని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్ డైరెక్టర్ టాక్స్ సిబిఐసి అందించని సేవకులగాను ఈ దినోత్సవం జరుపుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డివివి.ఫణికుమార్, మేనేజ్మెంట్ పి.అరుణ జ్యోతి, ఉపాధ్యాయులు పి.సౌభాగ్య లక్ష్మి ,లోకేష్ కుమార్, అధ్యాపక బృందం ,విద్యార్థులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిబలి సామాజిక వర్గానికి అన్ని పార్టీలు సముచిత స్థానం కల్పించాలి



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఉభయ గోదావరి జిల్లాల్లో శెట్టి బలిజ సామాజిక వర్గం రాజకీయ ప్రత్యమ్నయంగా ఉన్నప్పటికీ సంఖ్యాబలంగా కాపులతో సమానంగా ఉన్న సామాజిక వర్గం గత ఎన్నికల్లో జనసేన పార్టీ నుండి పోటీ చేసి ఓడిపోయిన శెట్టిబలిజ సామాజిక వర్గానికి చెందిన వారికి ఆర్థికంగా రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని అదే పార్టీకి సేవ చేస్తున్న పితాని బాలకృష్ణకు కాదని డబ్బు ఉన్న వ్యక్తికి సీట్లు కేటాయించడం సరికాదు.

జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ శెట్టిబలిజ కులస్తులను పక్కన పెడితే సహించం అలాగే , తెలుగుదేశం, బిజెపి, పార్టీలు శెట్టిబలిజ సామాజిక వర్గానికి సామూచిత స్థానం కల్పించాలని శెట్టి బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు కుక్కల శ్రీనివాస్ హెచ్చరించారు,

## 3వ డివిజన్‌లో వైసిపి కార్యకర్తల సమావేశం



ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు నియోజకవర్గం 3 డివిజన్‌లో కార్పొరేటర్ ,మాజీ స్మార్ట్ సిటీ చైర్ పర్సన్ బొద్దాని అఖిల సతీష్ చంద్ర ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా మాజీ ఉపముఖ్యమంత్రి,శాసనసభ్యులు ఆళ్లనాని పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్లు,గుడిదేశీ శ్రీనివాస్,నూకపెయి సుధీర్ బాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ నెరసు చిరంజీవి, క్లస్టర్ 3 ప్రెసిడెంట్ మంచెం మైబాబు, క్లస్టర్ 1ప్రెసిడెంట్ సుంకర చంద్రశేఖర్,కోఆప్షన్ సభ్యులు,కార్పొరేటర్లు,3వ డివిజన్ నాయకులు,కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు జరగనున్న గ్రూప్ - 2 పరీక్షలకు విస్తృత ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ వెల్లడి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా జరుగనున్న ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ -2 పరీక్షల నిర్వహణలో భాగంగా ఏలూరు జిల్లాలో పరీక్షలు ప్రశాంతముగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. ఈ పరీక్షల సక్రమ నిర్వహణకు వివిధ కార్యక్రమాలను సమన్వయ పరచడానికి జిల్లా జాయింట్ కలక్టర్ ని జిల్లా సమన్వయ అధికారిగా నియమించుట జరిగిందన్నారు. జిల్లాలో గ్రూప్-2 సర్విస్ పరీక్షకు హాజరు కానున్న 13వేల 977 మంది అభ్యర్థులకు గాను 39 పరీక్షా కేంద్రముల ఏర్పాటు చేసి, ఒక్కొక్క పరీక్షా కేంద్రానికి ఒక్కొక్క చీఫ్ సూపరింటెన్డెంట్,ఒక్కొక్క లైజన్ ఆఫీసర్ చొప్పన 39 మంది చీఫ్ సూపరింటెన్డెంట్లను,39 మంది లైజన్ ఆఫీసర్లను నియమించుట జరిగిందన్నారు. పరీక్షల నిర్వహణ నిమిత్తము ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్విస్ కమీషన్ నుండి ఇద్దరు సెక్షన్ అధికారులను కూడా కమీషన్ ప్రత్యేకముగా నియమించిందన్నరు. పరీక్షల మెటీరియల్ పంపిణీ నిమిత్తము 39 పరీక్షా కేంద్రములను 19 రూట్లుగా విభజించి 19 మంది జిల్లా అధికారులను రూట్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. పరీక్షల సమన్వయ అధికారిగా నియమించబడిన ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టరు బి.లావణ్యవేణి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్విస్ కమిషన్ తరపున హాజరైన సెక్షన్ అధికార్లు. చీఫ్ సూపరింటెన్డెంట్లు పరీక్షా పరిశీలకులు,సంబంధిత శాఖల అధికారులతో శుక్రవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో గ్రూప్-2 సర్విస్ పరీక్షకు హాజరు కానున్న అభ్యర్థుల సౌకర్యము కొరకు ఒక హెల్ప్‌డెస్క్‌ను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్విస్ కమిషన్ అధికార్లు, కలెక్టర్ కార్యాలయం సిబ్బందితో ఏర్పాటు చేయుట జరిగిందన్నారు. కంట్రోల్ రూమ్ నెం. 9491041436 ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్విస్ కమిషన్ అధికార్లు,వారి మొబైల్ నంబర్లు ఎ.ఎం.మాధవీలత,సెక్షన్ ఆఫీసర్, ఎపిపిఎస్‌సి : 9014550897, పి.గిరిజారాణి, సెక్షన్ ఆఫీసర్, ఎపిపిఎస్ సి :9912107709 గ్రూప్-11 పరీక్షలకు హాజరుకానున్న అభ్యర్థులు ఏవిధమైన సహాయము కొరకైనా పై నెంబర్లను సంప్రతించవచ్చున్నారు. పై విధముగా ఏలూరు జిల్లాలో గ్రూప్-2 పరీక్షల సక్రమ నిర్వహణకు తగిన అన్ని ఏర్పాట్లు జరిగాయన్నారు.

## హెచ్.ఎస్.ఆర్.పి. నంబర్ ప్లేట్లు తప్పనిసరి

**ఉప రవాణా కమిషనర్ ఎస్.శాంతకుమారి**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్లు కలిగి లేని కొత్త ,పాత వాహనాలపై కేసులు నమోదు చేయబడతాయని ఉప రవాణా కమిషనర్ ఎస్.శాంత కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. దేశ అత్యున్నత న్యాస్థానం,రాష్ట్ర రవాణా కమిషనర్ ఆదేశాల మేరకు హెచ్.ఎస్.ఆర్.పి. నంబర్ ప్లేట్లు లేని రవాణా, రవాణేతర వాహనాలకు ఇకపై ఫిట్నెస్, రెన్యూవల్ చేయబడవన్నారు. కొత్త వాహనాలకు డీలర్ల వద్దనే నంబరు ప్లేట్లు బిగిస్తుండగా,పాత వాహనాలకు మార్చి 1వ తేది నుంచి ఎస్ఐఏయం పోర్టల్ నందు నమోదు చేసుకోవాలన్నారు. ఈ విధానంలో 2 వెసులుబాట్లు కలిపిస్తున్నామని, ఒకటి డీలర్ వద్ద కాగా, మరొకటి వాహన యజమాని ఇంటి వద్దనే నంబరు ప్లేట్లు బిగించే విధానం ఉందన్నారు. వాహనదారులు ఇంకను ఏదైన సమాచారం కొరకు సంబంధిత రవాణా శాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని ఆమె తెలిపారు.

## జరిమాన,బెయిల్ సొమ్ము చెల్లించలేని ఖైదీలకు ఆర్థిక సాయం




ఏలూరు,మేజర్‌న్యూస్ : సుప్రీం కోర్టు అఫ్ ఇండియా,ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు పూచీకత్తులు జరిమానాలు చెల్లించలేక జైళ్లలో మగ్గుతున్న విచారణ,ఇతర ఖైదీల విడుదలకు పథకం అమలు అయ్యేలా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం జరిగిన జిల్లా స్థాయి సాధికార కమిటీ సమావేశం జిల్లా మేజిస్ట్రేట్ వె.ప్రసన్న వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. పేద ఖైదీలకు మద్దతు'పథకం – సామాజికంగా వెనుకబడిన,తక్కువ-ఆదాయ వర్గాలకు చెందిన ఖైదీలకు బెయిల్ ష్యూరిటీ లేదా జరిమానా మొత్తాన్ని చెల్లించడానికి ఆర్థిక స్తోమత లేని వారి విడుదలకు సహాయం చేయడం లక్ష్యంగా మార్గదర్శకలు జారీ చేసిందన్నారు. సమావేశంలో సాధికారకమిటీ గౌరవ సభ్యులు 7వ అదనపు జిల్లా జడ్జి యం.రామకృష్ణంరాజు,జిల్లా న్యాయసేవా అధికార సంస్థ,సెక్రెటరీ కె.రత్న ప్రసాద్ జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి,జిల్లా జైళ్ల శాఖ అధికారి సిహెచ్. ఆర్.వి.స్వామి,జిల్లా ప్రొబేషన్ అధికారి గ్రేడ్.1,నోడల్ అధికారి జే.దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల కంప్యూటరీకరణ, ఆహార ధాన్యాల నిల్వల కేంద్రం ఆవిష్కరణ

ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** భారత్ మండపం ప్రగతి మైదాన్ న్యూఢిల్లీ నందు శనివారం ఉదయం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కంప్యూటరీకరణ, ఆహార ధాన్యాల నిల్వల కేంద్రాన్ని ఆవిష్కరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్థిక, హెూం శాఖ మంత్రి అమిత్ షా. ఈ కార్యక్రమమునందు ఏలూరు కేంద్ర సహకార బ్యాంక్ సీఈవో శ్రీదేవి, జనరల్ మేనేజర్ మాధవి, ద్వారకాతిరుమల సొసైటీ సీఈవో నల్లూరి శ్రీ కిషోర్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను వసతులను అందించండి

**జూనియర్ సివిల్ జడ్జి సిహెచ్ కిషోర్ కుమార్**



**జీలుగుమిల్లి, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు సరైన వసతులను కల్పించాలని చైర్మన్ మండల న్యాయ సేవ అధికార సంస్థ మరియు జూనియర్ సివిల్ జడ్జ్ సి.హెచ్. కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. జీలుగుమిల్లిలోని ఇటీవల విద్యార్థులు అనారోగ్య పాలైన ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల వసతి గృహాన్ని శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు.వైద్య అధికారిని డాక్టర్ గాయత్రి వసతి గృహంలో వైద్య క్యాంపు ఏర్పాటు చేసి నిత్యం విద్యార్థుల ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే వసతి గృహంలో వంటశాల, త్రాగు నీటి సప్లై డారుమెంటరీలు మరియు మూత్రశాలలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జడ్జ్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ సరైన వసతులు కల్పిస్తే విద్యార్థులంతా ఆరోగ్యంగా ఉంటూ నాణ్యమైన విద్యను అభ్యసించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఆ దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్, హెచ్ఎం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 27న ఏలూరులో జరిగే బిజెపి సభకు తరలి రావాలి



**టీ.నర్సాపురం,మేజర్‌న్యూస్ :** టీ.నర్సాపురం మండలం తిరుమల దేవి పేట గ్రామంలో శనివారం బూత్ కమిటీ,శక్తి కేంద్రాల కమిటీలు గురించి బలోపేతం అవడానికి చర్యలు తీసుకోవాలని,మన దేశ ప్రధానమంత్రి పేద ప్రజల సంక్షేమం కోసం చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించి చెప్పాలని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నిర్మల కిషోర్ అన్నారు. ఈనెల 27వ తేదీ సాయంత్రం ఏలూరు ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న భారతీయ జనతా పార్టీ బూత్ కమిటీ నాయకులకు,శక్తి కేంద్ర నాయకులకు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్ దిశా నిర్దేశం చేయుచున్న కారణంగా అందరూ తప్పకుండా సభకు హాజరుకావలని కోరారు. తిరుమల దేవి పేట గ్రామంలో ప్రధాన కార్యదర్శి పెనుగొండ రామలింగేశ్వర రావు ఇంటి వద్ద కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి రాయల నాగమల్లేశ్వరరావు,ఉపాధ్యక్షులు అబ్బ దాసరి ప్రసాద్,మీడియా కన్వీనర్ నందు రాజు పవన్ కుమార్,అధ్యక్షులు వసంతవాడ సత్యనారాయణ,దినేష్,చిలకా వినయ్,గొట్టాటి రవీంద్ర,వట్టి రాధాకృష్ణ,భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటి వైద్యానికి 50 వేలు అందించిన ముప్పిడి సురేష్ రెడ్డి హిమబిందు దంపతులు



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్:** మండలంలోని దర్భగూడెం గ్రామంలో బ్లాంక్ ఫంగస్‌బారినపడిన భూలక్ష్మికి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ముప్పుడి సురేష్ రెడ్డి హిమబిందు దంపతులు రూ.50వేల ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని సాటుకున్నారు. ఈ సందర్భంగా అమె తల్లిదండ్రులు పంపన శ్రీను, జ్ఞాన సుందరి మాట్లాడుతూ తమ కుమార్తె భూలక్ష్మి కి గతంలో కరోనా సోకినప్పుడు నిండు గర్భిణీ అని ఆసుపత్రిలో చేర్చగానే బ్లాక్ ఫంగస్ వ్యాధి కూడా సోకిందని ఆపరేషన్ చేయాలని లేనియెడల ఆమె కంటికి ప్రమాదమని తెలపగా డాక్టర్లు వెంటనే ఆపరేషన్ చేసి కనుగుడ్డును తొలగించారని తెలిపారు. భూలక్ష్మి అతి చిన్న వయసులో తన శరీరంలో ఒక భాగాన్ని కోల్పోవడం పై రోజు బాధతో ఆవేదన పడేదిని తమ కుమార్తె బాధను చూసి తట్టుకోలేక డబ్బు కోసం అనేక ప్రయత్నాలు చేసినట్లు తెలిపారు.తమ కుమార్తె భూలక్ష్మి కంటికి వైద్యం చేయించి మరల వెలుగును చూపించాలని హైదరాబాద్ డాక్టర్లకు చూపించగా కంటికి వైద్యం చేయాలని వేరొక కన్ను అమర్చి ఆమెకు చూపు వచ్చే విధంగా ఆపరేషన్ చేయడానికి రెండు లక్షల రూపాయలు ఖర్చవుతుందని డాక్టర్లు తెలపగా ఆ విషయంపై తల్లిదండ్రులు ప్రయత్నాలు చేస్తున్న క్రమంలో దర్భ గూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ముప్పిడి సురేష్ రెడ్డి హిమబిందు దంపతులు ఈ విషయాన్ని తెలుసుకుని తమవంతుగా రూ.50 వేలు వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం భూలక్ష్మి తల్లి జ్ఞాన సుందరికి అందజేసినట్లు తెలిపారు. ఆపదలో ఉన్న తమ కుటుంబానికి సురేష్ రెడ్డి హిమబిందు దంపతులు చేసిన ఆర్థిక సహాయాన్ని మర్చిపోమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే గ్రామస్తులు సురేష్ రెడ్డి హిమబిందు దంపతులను అభినందించారు.

## రెడ్డి నాగంపాలెం సమీపంలో పులి పాదముద్రలు

**రిజర్వు ఫారెస్టులోకి తిరుగుముఖం పట్టిన పులి ధ్రువీకరించిన అటవీశాఖ అధికారులు**



**పోలవరం,మేజర్‌న్యూస్:** గత రెండు నెలలుగా ఏలూరు జిల్లాలోని ద్వారకాతిరుమల, గోపాలపురం, బుట్టాయిగూడెం, దేవరపల్లి, పోలవరం, తాళ్ళపూడి మండలాల్లో పశువులపై దాడులు చేసి చంపుకుతిని అటు ప్రజానీకాన్ని భయాం దోళనలకు గురి చేసి, ఇటు అటవీశాఖ అధికారులను ముప్పు తిప్పలు పెట్టిన పులి శనివారం రిజర్వు ఫారెస్టులోకి వెళ్ళినట్లు అటవీక్షేత్రాధికారి ఎన్.దావీదురాజు తెలి పారు. శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం మండలం కరకపాడు అడవిలో రెండు మేకలను బలితీసుకున్న పులి అక్కడి నుండి బుట్టాయిగూడెం మండలం లక్ష్మీపురం కొవ్వాడ గ్రామాల పరిధిలో సంచరించి పోలవరం మండలం రెడ్డినాగం పాలెం చేరుకుందని తెలిపారు. అక్కడి నుండి రిజర్వు ఫారెస్టులోకి వెళ్ళిపోయిందని, పులి పాదముద్రలు పరిశీలించడం జరిగిందని అటవీశాఖ అధికారులు తెలిపారు. రామనరసాపురం, సరిపల్లికుంట, జిల్లెల్లగూడెం పంచాయతీల ప్రజలు పాడి పశువుల రైతులు అడవుల్లోకి వెళ్ళరాదని, పశువులను మేపడానికి అడవుల్లోకి వెళ్ళరాదని అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మైదాన ప్రాంతాల్లో ఆహారానికి అలవాటు పడిన పులి అడవిలో ఆహారం దొరకకపోతే మళ్ళీ జనావాసాల్లోకి వచ్చే అవకాశాలున్నాయని, ఇప్పటికే మైదాన ప్రాం తాల్లో పాడిపశువుల సంచార ప్రాంతాలు అలవాటు పడిన పులి మళ్ళీ రాకుండా అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇప్పటికే పులి భయంతో కూలీలు, రైతులు పొలం పనులకు వెళ్ళకుండా పని విరామం పాటించవలసి వచ్చిం దని ఆవేదన వ్యక్తం చేశారు. పులి దాడిలో చనిపోయిన పాడి పశువుల రైతులకు పరిహారం అందించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని అటవీశాఖ అధికారులు వెల్లడించారు.

## లెక్సిల్ సంస్థలో నిర్వహించిన -స్వచ్ఛంద రక్తదాన శిబిరం




**భీమడోలు,మేజర్‌న్యూస్ :** రక్తదానం ప్రాణదానంతో సమానమని భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం రక్త నిల్వ కేంద్రం ఇన్చార్జి మరియు మత్తు వైద్య నిపుణులు డాక్టర్ అశ్విని తెలిపారు. భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అంబరుపేట గ్రామంలో గల లిక్సిల్ (ఇండియా) సానిటరీ వేర్ కంపెనీ కేంద్రంగా స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీకి చెందిన ఉన్నత స్థాయి ఉద్యోగులు లోకేష్ మరియు రామ్మోహన్రావు ఆధ్వర్యంలో కంపెనీకి చెందిన 71 మంది అధికారులు ఉద్యోగులు సిబ్బంది రక్తదానం చేశారు. రక్త సేకరణ కార్యక్రమంలో భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్ర వైద్యులకు ఏలూరు కు చెందిన ప్రభుత్వ వైద్యశాల అధికారులు, సిబ్బంది సహకారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం రక్త నిల్వ కేంద్రం ఇంచార్జి డాక్టర్ అశ్విని మాట్లాడుతూ, కార్పొరేట్ సంస్థలు సామాజిక సేవ రూపంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించటం జరుగుతుందన్నారు. కానీ లిక్సిల్ కంపెనీ వారు సేవా కార్యక్రమాల్లో భాగంగా రక్తదానం ప్రాముఖ్యతను గుర్తించి ఆ మేరకు సిబ్బంది సహకారంతో క్యాంపు నిర్వహణ, దాదాపుగా 71 మంది రక్తదానం చేయటం అభినందనీయమని పేర్కొన్నారు. భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రం అందుబాటులో ఉన్న రక్త నిధి నిల్వ కేంద్రం ద్వారా సామాజిక ఆరోగ్య కేంద్రం ద్వారా చేపట్టే వివిధ సేవలకు అవసరమైన రక్తాన్ని అందజేస్తుందని తెలిపారు. అవసరాన్ని బట్టి తలసేమియా వ్యాధిగ్రస్తులకు సైతం తరచుగా రక్తాన్ని అందజేస్తున్నామన్నారు. అవసరమైతే ఇతర ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందే వారికి సైతం అందుబాటులో ఉన్న రక్త నిధి నిల్వ కేంద్రం ద్వారా రక్తాన్ని ఇచ్చే కార్యక్రమం కొనసాగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాలన్నీ సజావుగా కొనసాగేందుకు సామాజిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని దాతలు, సంస్థలు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. భీమడోలు సామాజిక ఆరోగ్య కేంద్రంలో రక్త నిధి నిల్వ కేంద్రం నిర్వహణలో సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్య పర్యవేక్షకులు డాక్టర్ ఎన్.సునీత, ఇతర వైద్యులు సిబ్బంది తమ వంతు సహకారాన్ని అందజేస్తున్నారని తెలియజేశారు. కార్యక్రమంలో రక్త నిధి నిల్వకేంద్రం సిబ్బంది అప్పారావు, పరమేశ్వరరావు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో లారీ డ్రైవర్ ఆకస్మిక మృతి



**భీమడోలు,మేజర్‌న్యూస్:** విధి నిర్వహణలో ఉండగా ఆకస్మికంగా అనారోగ్యం పాలై ఒక లారీ డ్రైవర్ చనిపోయిన సంఘటన భీమడోలు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. భీమడోలు ఎస్సై సుధాకర్ తెలిపిన వివరాల మేరకు, తమిళనాడు రాష్ట్రం అప్పురుపాలయం ప్రాంతానికి చెందిన మగేంద్రన్ రామస్వామి(48) లారీపై తనతో పనిచేస్తున్న సహ డ్రైవర్ సుందర్ రాజన్‌తో కలిసి ఈనెల 9వ తేదీన చెన్నై నుంచి జంషెడ్పూర్ లోడు తీసుకుని బయలుదేరారు. అక్కడ నుంచి తిరుగు ప్రయాణంలో వారు చెన్నై వస్తుండగా భీమడోలు మండలం స్వూరప్పగూడెం చేరే సమయానికి అనారోగ్యం కారణంగా ఇబ్బంది ఎదుర్కోవటంతో లారీని రోడ్డు పక్కన ఆపి రామస్వామి కూలబడిపోయాడు. దీనిని గమనించిన లారీ సహ డ్రైవర్ సుందర్రాజన్ అదే లారీలో అతనిని తీసుకొని చికిత్స కోసం ఏలూరు ప్రైవేటు వైద్యశాలకు తీసుకువెళ్లారు. అతని పరీక్షించిన సదరు వైద్యశాల వైద్యులు అప్పటికే రామస్వామి చనిపోయినట్టు తెలిపారు. ఈ విషయాలపై సహ డ్రైవర్ సుందర్ రాజన్ భీమడోలు పోలీసులకు ఫిర్యాదు చేయగా శనివారం కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆక్రమణకు గురైన ఉన్నత పాఠశాల ప్రాంగణం

**- రూ 5 కోట్ల విలువ భూమి కబ్జా**
**- మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య ఆరోపణ**




**నూజివీడు, మేజర్ న్యూస్ :** సుమారు 125 సంవత్సరాల చరిత్ర కలిగిన ఎస్ఆర్ఆర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణం కు చెందిన భూమి కొంత ఆక్రమణకు గురైందని మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య ఆరోపించారు. నూజివీడు నడి బొడ్డున ఉన్న పాఠశాల కు చెందిన సుమారు 250 నుండి 400 గజాలు భూమిని కొందరు ఆక్రమించారని తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో ఆక్రమణకు గురైన స్థలాన్ని శనివారం చిన్నం రామకోటయ్య పరిశీలించారు. ఈ ఆక్రమనలపై అధికారులు కూడా ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కళ్ళు లేని ప్రభుత్వ వ్యవస్థ పనితీరుతో నూజివీడు నడిబొడ్డిలో ఉన్న ఐదు కోట్లు విలువచేసే స్థలం కబ్జాకు గురైందన్నారు. తాను చిన్ననాటి నుండి ఇక్కడే పెరిగానని, ఈ పాఠశాలలోనే చదువుకున్నట్లు చిన్నం రామకోటయ్య తెలిపారు. నూజివీడు తహసిల్దార్ కూడా పాఠశాలకు వచ్చి వెళుతుండగా తాను ఎందుకు వచ్చినట్లు అడగడంతో పాఠశాలలో పరీక్షల ఏర్పాట్లు నిమిత్తం వచ్చినట్లు చెప్పడం జరిగిందన్నారు. అయితే డివిజన్ హెడ్క్వార్టర్గా ఉన్న నూజివీడులో విద్యాశాఖ, రెవెన్యూ ఉన్నతాధికారుల సైతం పాఠశాలలో ఆక్రమణకు గురైన ప్రాంతాన్ని పరిశీలించకపోవడం దారుణమన్నారు. 24 గంటల్లో ఆక్రమణ తొలగించకపోతే తాను నూజివీడు పట్టణ ప్రజలతో కలిసి ఆక్రమణలు తొలగించే వరకు పోరాటం చేస్తానని చిన్నం రామకోటయ్య స్పష్టం చేశారు.

## గోళ్లకోడెరులలో రేకుల షెడ్డు ఆహుతి.... మహిళ సజీవ దహనం





**పాలకోడేరు మేజర్ న్యూస్:** గొల్లలకోడెరు గ్రామంలోని వక ఇల్లు అగ్నికి ఆహుతి అయి మహిళా సజీవ దహనం అయిన దుస్సం ఘటన ఇది. వివరాల్లోకి వెళ్తే..గొల్లల కోదేరులోని ఎఎస్ఆర్ నగర్‌లో చేకూరి వీర వెంకట శ్రీహరి రాజు భార్యా పిల్లలతో వక రేకుల షెడ్డు లో కాపురం వుంటున్నారు. శనివారం సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో ఇంటికి నిప్పంటుకుంది. ఆ సమయంలో యజమాని పొలం వెళ్ళారు. భార్య రమాదేవి (45) గతంకొన్నేళ్ళుగా కాలు చచ్చుబడి పోవటంతో మంచానికే పరిమితమయ్యారు. కాగా ఇంటికి వక్కసారే నిప్పంటుకుని పెద్ద ఎత్తున మంటలు రావడంతో రమాదేవి బయటకు రాలేక పోయారు. ఇల్లు తలుపులు వేసి ఉండటంతో లోపలకు వెళ్ళటానికి అవకాశం లేకపోయింది. ఫలితంగా రమాదేవి సజీవ దహణమై బూదిదయ్యారు.

ప్రమాదం జరిగిన సమయంలో కూతురు అంతకు ముందే ఉద్యోగం కోసం బెంగుళూరుకు కుమారుడు చదువు నిమిత్తం హైదరాబాద్ వెళ్ళారు. అత్తగారు పక్కనే వున్న ఇంటిలో కాపురం వుంటున్నారు. దాంతో రమాదేవి ను ఎవరూ రక్షించ లేక పోయారు. కాగా తమకు సమాచారం అందిన వెంటనే వచ్చి మంటలు ఆర్పామని, అయితే అప్పటికే రమాదేవి కాలి బూడిద అయ్యారని భీమవరం అగ్ని మాపక అధికారి. సిహెచ్ సూర్య ప్రకాశరావు తెలిపారు. కాగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగి ఉండవచ్చని పాలకోడేరు ఎస్ఐ నాళం శ్రీనివాసరావు అభిప్రాయ పడ్డారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ శాఖాధికారులు మాత్రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఎక్కడా నమోదు అవ్వలేదు అని పేర్కొన్నారు.